

## మాలతి చెప్పిన కథ

మా రాజీపెళ్లి శుభలేఖ చూడగానే నాకెంతో ఆశ్చర్యం కలిగింది. దానికి పెళ్లి అవుతున్నందుకు కాదు నా ఆశ్చర్యం. ఆ శుభలేఖలో వరుని పేరు వసంతరావు యం. బి. బి. యస్. అని చూడడంతోటే కలిగింది నాకా ఆశ్చర్యం. 'మరయిత్తే యింతకాలం జరిగిన రాజీకథ తారుమారు అయిందన్నమాట! ఎటువంటి పరిస్థితులు ఎదురైనా, ఏమి జరిగితేనూ రాజీ దీనికి ఒప్పుకుందో? తెలుసుకుంటే బాగుండును.' అని అనుకుంటూ పెళ్లి తారీఖు చూశాను. నా ఆశ్చర్యం మరింత హెచ్చింది. సరిగ్గా మా పరీక్షల్లోనే దాని పెళ్లికి ముహూర్తం! అంటే రాజీ పరీక్షలకి రాదన్నమాట! ఏడాదిపాటు చదివిన చదువుకు—ఫలితాన్ని ప్రసాదించే పరీక్షలకి కూడా రావడానికి వీలులేనంత హడావిడిగా దాని పెళ్లి నిర్ణయం జరిగిపోయిందన్నమాట! అయితే దీనినిబట్టి రాజీకథ వాళ్ల నాన్నగారికూడ తెలిసిపోయిందన్నమాట!

ఇంతకీ ఆ కథ ఏమి టంటారా? ఇదిగో చెబుతున్నా.

రాజీ పూర్తి పేరు రాజేశ్వరి. ఉయినింటివారి బిడ్డ. అందాలభరిణె అంటె సామాన్యంగా చెప్పిన ట్టే అవుతుంది. ఐశ్వర్యానికి ఐశ్వర్యం, అందానికి అందం, చదువుకు చదువు—ఈ మూడూ ఎక్కడోగాని సమకూడవు. మా రాజీలో ఆ మూడు లక్షణాలు సమకూడడమే గాక, ఆ మూడింటి సంయోగంవల్ల యేర్పడే విషపరిణామం — అహంకారం — ఆమెలో రవ్వంతైనా లేకపోయి, అతి సామాన్యంగా, సౌమ్యంగా, సహృదయంతో ఉండే ఆమెని చూస్తే, ఆమె స్నేహితురాళ్లమైన మాకే ఎంతో ఆనందం ఆశ్చర్యం కలిగించేవి. మేం నలుగురం స్నేహితురాళ్లం ఉన్నప్పటికీ నాకూ రాజీకి కలిసినట్లు మరెవ్వరికీ కలియలేదు. కొంచెం దురుసుగా మాట్లాడినప్పటికీ, నా నిర్మొహమాట లక్షణం తనకి బాగా నచ్చిందని అంటూ ఉండేది రాజీ తరచు నాతో. అంతేకాకుండా, నా సలహా ఎప్పుడూ తనకెంతో ప్రయోజనకరంగా ఉంటుందని రాజీ విశ్వాసం కాబోలు, తనకి సంబంధించిన అన్ని విషయాలూ నాకు చెప్పేది. అతి సున్నితమైన మనస్సు కలది కాబట్టి మా రాజీకి ప్రతిదానికి సందేహమే! ఏ విషయంలోనూ ఒక నిర్ణయానికి వెంటనే రాలేకపోయేది. నా మనస్తత్వం అందుకు పూర్తిగా భిన్నం. అందుకనే మా యిద్దరికీ అంత అన్యోన్యత ఏర్పడి ఉంటుంది, విభిన్న ధృవాలకే కదా ఆకర్షణ!

కాలేజీకి ఎప్పుడు వెళ్లినా మా స్నేహితురాళ్లం నలుగురం కలిసే వెళ్లేవాళ్లం. వచ్చినా అంతే. ఎక్కడికేనా వెళ్లినా నలుగురం కట్ట కట్టుకు పోయేవాళ్లం!

అందరికీ మా అంతా ఐకమత్యం చూసి మాకు 'చతుష్టయం' అని పేరుకూడా పెట్టారు. కాలేజీనుంచి తిరిగి వచ్చేటప్పుడూ, ఖాళీగా ఉన్నప్పుడూ, అనేక విషయాలను గురించి ముచ్చటించుకునే వాళ్లం. ఒకప్పుడు గట్టిగా వాదనలు కూడా పెంచుకునే వాళ్లం. అలా వాదనలకి వచ్చే విషయాల్లో ప్రేమ విషయం వచ్చేటప్పటికి మా రాజీ, అంతవరకూ ఎంతో చలాకీగా ధాటిగా వాదించే మా రాజీ—మూగనోము పట్టేది. మేం గట్టిగా కారణం అడిగితే తనకి అటువంటి విషయాలంటే అసహ్యం అనీ, నమ్మకం లేదని మొహం కుంచించుకుని చెప్పేది.

అటువంటి మా రాజేశ్వరి ప్రేమలో పడిందంటే, వాళ్లకే కాదు నాకే ఆశ్చర్యం కలిగింది. ఇటువంటి విషయాల్లో ఇంతకు ముందు ఓడిపోయిన అనేకమందిలో మా రాజీ కూడా ఒకత్తె పోయిందని తృప్తి పడుదునుకాని ఆ నాటి ఘట్టం చూసి నాకు మతి పోయినంత పనైంది.

ఏదో నోట్సు అర్జంటుగా కావలసి, ఆ వేళ రాజీ యింటికి హడావిడిగా వెళ్లాను. నా అలవాటుప్రకారం తిన్నగా దాని గదికి వెళ్లి చూద్దునుగదా!— అప్పటి కప్పుడే స్నానం చేసిన రాజీ పూజలో మునిగినట్టు స్పష్టంగా తెలుస్తోంది, అగరువత్తుల వాసనల గుబాళింపుతో. 'దేవుడన్నా, పూజలన్నా, వితండ వాదానికి దిగే, మా రాజీని ఈ విధంగా మార్చిన ఆ ఆరాధ్యదైవం ఎవరా?' అనే ఉత్సుకతతో ఆమె వెనకాలచేరి తొంగి చూచాను. అంతే! ఎవరో వీపుమీద చెళ్లుమనిపించినట్లు ఫీలయ్యాను.

మా రాజీ ఆరాధ్యదైవం—ఒక మానవుడు!

నోట మాటరాక అలాగే గుడ్లప్పగించి చూస్తున్నాను. తనకి ఎదురుగా ఉన్న ఫోటోకి—షోడశోపచారాలు చేయక పోయినా అందులో కొన్ని అయినా చేసిందనే చెప్పాలి మా రాజీ. అంతకన్నా ఆశ్చర్యం కలిగింది—ఆ ఫోటోలోని వ్యక్తి పాదాలకి పూలతో పూజచేసి, వాటిని తీసుకుని కళ్లకి అద్దుకుని, తన తలలో ధరించిన మా రాజీని చూడడం.

తలలో ధరించడానికి పూలతోకూడిన చేయిని, వెనక్కి ఎత్తి దింపుతూండగా, అతి సమీపంలోనే ఉన్న నాకు తగలడం—ఒక్కసారి ఉలిక్కిపడినట్టు వెనక్కి తిరగడం—ఏకాగ్రంగా, కొంచెం తీక్షణంగా చూస్తున్న నా చూపులను కలుసుకోలేక తల దింపడం—అన్నీ ఒకదానివెంట చక చకా సాగిపోయాయి. అంతలోకే మొహాన్ని నవ్వు పులుముకుంటూ, నా దగ్గరకి వచ్చి 'ఎంత సేపయిందే మాలతీ నువ్వు వచ్చి?' అని అడుగుతూ మాట తప్పించబోయింది.

నేనా ఒక పట్టాన వదిలేది!

సమాధానంగా మాటలకి బదులు వాడి చూపులు వదిలాను. ఇంక లాభం లేదనుకుంది కాబోలు, నా ప్రక్కని కూర్చుంటూ అంది, 'నన్ను క్షమించు మాలతీ! ఇంత వరకూ ఈ విషయం నీ దగ్గర దాచినందుకు. ఏమిటో ధైర్యం చాలలేదు.'

'ఆరాధనా ఘట్టందాకా వచ్చిందంటే గ్రంథం చాలా జరిగేఉండాలి. ఎప్పుడు ఎలా ప్రారంభమయింది? ఇంతకీ ఎవరా దేవతామూర్తి? కరుణించి వరము లొసగేనా? వలదన్న—'

నాకు తెలియకుండానే నా కంఠధ్వనిలో హేళన, కర్కశత్వం కనిపించాయి కాబోలు.

'అబ్బ! ఎందుకే అంత కోపం మాలతీ! నీకు చెప్పకుండా యింతవరకూ దాచానని? ఎప్పుడు చూసినా వాళ్లుకూడా ఉండేవారు. మనొక్కత్తెవూ ఉన్నప్పుడు చెబుదామని చూస్తే యింతవరకూ వీలు చిక్కలేదు. వాళ్లంతా ఉండగా చెప్పడానికి—'

'ధైర్యం చాలలేదు అవునా? అంటే నువ్వు చేసినది అంత మంచిదికాదని నీకూ తెలిసిందన్నమాట! అవును మరి ముందు మహా గొప్ప కబుర్లు చెప్పి, ఆ తరువాత ఆ బురదలోనే దిగితే ఎదటివారు ఆక్షేపించరూ? మన అంతస్సాక్షిమాట ఎలా ఉన్నా?'

'నాకూ అదే ఆశ్చర్యంగా ఉంటుంది మాలతీ! ఇంతవరకూ కనిపించిన ఈ బలహీనత ఈ విషయంలోనే నాలో ఎందుకు బయల్పడిందో అర్థంకాలేదు. అక్కడికీ నాలో నేను ఎంత వితర్కించుకున్నానో? చివరికి 'విధి ప్రేరితం' అని సర్దుబాటు చేసుకున్నా. అప్పటినుంచి, నాకు తెలియకుండా నా యీ బలహీనత విజృంభించి, నన్ను ఈ స్థితికి తీసుకువచ్చింది.'

'ఇంతకీ ఎవరీ మహానుభావుడు?'

'నటరాజన్ అని—'

'మనవాళ్లు కాదన్నమాట.'

'ఉహు! వాళ్ల పూర్వీకు లెప్పుడో ఆ ప్రాంతానికి వెళ్లిపోయి సెటిల్ అయిపోవడంవల్ల ఆ పేర్లు పెట్టుకోవడం అలవాటయిందిట.'

'ఉద్యోగం?'

'...కంపెనీకి మేనేజరట. నాలుగైదు వందల జీతం—'

'ఉండవచ్చునని నీ ఊహ! సరే ప్రథమ పరిచయం?'

'సరిగ్గా జ్ఞాపకం లేదు కాని బస్సులోనే జరిగింది. కాలేజీకోసం నేను ఎక్కే బస్సులోనే అదే స్టాపులో ఎక్కేవారు. ఒక రోజున హడావిడిగా బస్సు ఎక్కుతూ కాలుజారి పడబోతూంటే, సమయానికి వచ్చి ఆదుకున్నారు, ఆ తరువాత—'

'మామూలుకథే జరిగి ఉంటుంది. మొదట చిరునవ్వులు, తరువాత చిరు పలకరింపులు, ఆ పిమ్మట దీర్ఘ సంభాషణలు, పిదప విహారములు ఆ తదుపరి ఉత్తరాలు వానితో హృదయాలు యిచ్చి పుచ్చుకోడాలు ఆ పిమ్మట—'

'ఎంత వేళాకోళంగా ఉందే మాలతీ నీకు? స్వానుభవం అయినప్పుడుగాని—'

'తెలిసి రాదంటావ్! అప్పుడే వద్దులే. మరి అంతవరకు వచ్చినతరువాత వీళ్లా వాళ్లకి చెప్పి, ఆ మూడుముళ్లు వేయించేసుకుంటే—'

'వారి తల్లిదండ్రులను కూడా వప్పించిన తరువాత చేసుకుందామన్నారు. ఏదో ట్రయినింగుకని వెళ్లారు, అలాగే వారిని కూడా కలుసుకువస్తామని చెప్పారు. ఆయన రాగానే—'

'నా కెందుకో అనుమానంగా ఉందే రాజీ! పూర్తి వివరాలు తెలియకుండా తొందరపడ్డావేమో ననిపిస్తోంది. అతనిపై నీవు ఏర్పరచుకున్న ఈ అంధవిశ్వాసంతో అతను ఆటలాడుతున్నాడేమో నని ఎందుకో నాకు భయంగాఉంది. అయినా నీ ధోరణి కొంచెం మార్చుకుని పరిస్థితులని అవగాహన చేసుకో. కాలుజారకముందే జాగ్రత్త మంచిది. ఇంత నిష్కర్షగా చెబుతున్నందుకు మరోలా అనుకోకు. నీకు మేలు కలి

# వసంతరాజీయం

అంచమని ఆ భగవంతుణ్ణి నేను కూడా గిరిస్తాను.'

తిరిగి వచ్చేస్తుంటే నా హృదయం ఎందుకో బరువెక్కినట్లనిపించింది. 'అతను మా రాజీకి ద్రోహం చేస్తే —' ఆ వూహే భరించలేక పోయాను. కాని తరతరాల నుంచీ వస్తున్న సామాన్య గాథే కదా యిది!

అయినా మా రాజీ ధోరణి చూస్తుంటే ఏమనుకోవాలో అర్థం కావడం లేదు. ఎప్పుడో పురాణాల యుగంలో ఉన్నట్లు విన్నాం కాని ఈ ఆధునాతన యుగంలో — ఒక విద్యావతి ప్రేమించాననే భ్రమతో ఆ ఫోటోకి పూజలూ పునస్కారాలూ చేయడమా? ప్రేమావేశం స్త్రీని అంత వివక్షణా శూన్యురాలిని చేస్తుందా? యుగాలు గడిచినా స్త్రీ ప్రకృతి మారలేదా? మారదా?

ఈ ఆలోచనలతో సతమతమై పోతూ, యింటికిరాగానే, ఎదురుగా ఉన్న భగవంతునికి చేతులు జోడించి మనస్సులోనే నివేదిన చేసుకున్నా 'మా రాజీ జీవితం సుఖమయం చేయి భగవాన్' అని.

ఈ కథంతా జరుగుతుండగానే, మాకు ప్రిపరేషన్ సెలవులు యిచ్చారు. నేను మా వూరు వచ్చేశాను. ఆ తరువాత కొన్నాళ్ళకి మా రాజీ శుభలేఖ వచ్చింది.

మరి నాకు ఆశ్చర్యం కలగడంలో ఆశ్చర్యం ఏముంటుందని? కథ నేను భయపడినట్టే తిరిగిందేమో! పరీక్షల హడావిడిలో పెళ్ళికి వెళ్ళలేక గ్రీటింగ్స్ పంపాను. ఆ తరువాత రాజీ దంపతులు హానీమూన్‌కి వెళ్ళారని తెలిసింది. రాజీ నాకు ఉత్తరాలు రాసేది.

కాని నా అనుమానం తీరలేదు. మరి ఆ నటరాజన్‌ని అంతగా ఆరాధించిన ఈ రాజేశ్వరి యిప్పుడు అగ్నిసాక్షిగా తాళికట్టిన ఈ వసంతరావుగారిని ఎలా స్వీకరిస్తుంది? సమయానుకూలంగా మారిపోయే లక్షలాది అబలలో మా రాజీకూడా ఒకతె అయిపోతుందా? లేక మనస్సులోని మూర్తిని మరువలేక, మగనిని సంతుష్టి పరచలేక, నటనతో జీవితం గడిపే దురవస్థ మా రాజీ పాల్పడుతుందా? పైగా దాన్ని నాకే యిలా ఉంటే, నిరంతరమూ ఈ విధమైన క్షోభను అనుభవించే రాజీ బతుకు ఏవిధంగా గడుపుతుందో తెలుసుకోవాలని ఉంది; ఉత్తరంద్వారా నయినా!


## రాజేశ్వరి చెప్పిన కథ

మా మాలతి ఉత్తరాలకి ఏమని సమాధానం రాయను? నాలో నిరంతరం ప్రజ్వరిల్లి, దహించివేసే ఈ వ్యధాగ్నిని ఏవిధంగా అక్షర రూపంలో పెట్టాలో అర్థంకావడం లేదు. నన్నింత ఆప్యాయంగా చూసే, మా శ్రీవారిపట్ల తీరని ద్రోహం చేస్తున్నానేమోననే ఆవేదన నన్ను నిలువునా దహించివేస్తుంటే, లేని సంతోషాన్ని ప్రకటించి ఎంతకాలం ఈ నటన సాగించాలి భగవాన్? పోనీ సాహసించి నా మనస్సులోని ఆవేదన ఆయనకి చెప్పితే, — ఏమో అతి సున్నితమైన మా సంసారజీవితం, అద్దంలాటి ఆయన మనస్సు ముక్కలైపోతే ఆ తరువాత అతుక్కోవడం వీలవుతుందా? ఆయన క్షమాగుణం చూసినప్పుడల్లా ధైర్యం కలుగుతోంది. కాని యింకా కొంతకాలం ఓపికపట్టి, అదును వచ్చినప్పుడు, ఆయన కాళ్ళమీద పడి, ఉన్న విషయం అంతా చెప్పేస్తేగాని నాకు మనశ్శాంతి ఉండదు.

అసలు నా జీవితంలో జరిగిన పరిణామాలు, ఒకదాని వెనుక ఒకటిగా, ఏదో అదృశ్యశక్తి త్రోసుకు వచ్చినట్టుగా అనిపిస్తుంది. ప్రథమ ప్రణయ విషయంలో సంభవించిన ఘోర పరిణామానికి యింకా నేను తట్టుకుంటూంటోనే, మా వాళ్ళు నా పెళ్ళి సెటిల్ చేయడం, ముహూర్తం పెట్టించి, ఆ పెళ్ళి దూర ప్రదేశంలో దైవసన్నిధిన చేయడం, ఆ తరువాత హనీమూన్‌కి వెళ్ళడం, అంతాఅయ్యాక యిక్కడ సెటిల్ అయి సంసారాన్ని సాగించడం, యివన్నీ నా యిష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా జరిగిపోవడం ఆశ్చర్యంగానే ఉంటుంది. అందరి సామాన్య మానవుల్లాగే నేనూ విధికి తలవొగ్గక తప్పలేదు!

మా మాలతి తన ఉత్తరంలో అడిగిన ప్రశ్న 'ఈ పెళ్ళికి ఎలా అంగీకరించావు?' అనే దానికి యిప్పటికీ సమాధానం చెప్పలేక పోతున్నాను. పెళ్ళి చూపులనేవి ఫార్మల్‌గా జరిగినా, నా అభిప్రాయాన్ని అడగకుండానే మా వాళ్ళు సెటిల్ చేసేశారు. అప్పుడూ నేనేమీ అనలేక పోయాను. అయిష్టతనూ ప్రకటించలేదు. అప్పుడు నా పరిస్థితి దేనినీ పట్టించుకోలేని అగమ్య పరిస్థితిలో ఉండి పోయింది.

ఉండక యేం చేస్తుంది మరి? ప్రాణానికి ప్రాణంగా ప్రేమించినవాడు, దైవ సమానంగా ఆరాధించినవాడు ఆ విధంగా అన్యాయం చేస్తే, నాకేకాదు ఏ కన్యా హృదయం అల్లకల్లోలం అయిపోదు? మా మాలతి అంటూనే ఉండేది ఇటువంటి ద్రోహం జరుగుతుందేమోనని. అప్పటిలో ఆ పిచ్చిలో నేను లెక్కపెట్టలేదు కాని అనాటి ఉత్తరం — నటరాజన్ దగ్గర నుంచి వచ్చినది, మాలతి ఊహలని యదార్థం చేసింది. ఆవేళ ఎక్స్‌ప్రెస్ ఒకటి




మూలశంకకు

అవసరముండదు!

JOL 327 TEL

చేతి గడియారం
రు 6/—లకు మాత్రమే



5 జ్యూయల్స్‌గల చేతి గడియారం, 5 యేండ్ల గ్యారంటీతో రు.6/—లకే మా కెంపెనీ వద్ద లభిస్తుంది. పోస్టేజి రు 1.15 అదనం.


షరా : మా కంపెనీ వ్యాపారాభివృద్ధి కొరకు ఈ స్కీము పెట్టబడింది. ఇష్టంలేనివారికి సొమ్ము వాపసు చేయబడును.

SWISS WATCH TRADING Co.
P B 87 (APT) Julluundur City



1969 లో మీ అదృష్టము

మీరు ఒక పోస్టు కార్డుమీద యే పుష్పము పేరనైనా వ్రాసి, మీ అడ్రసు తెలుపండి. మేము మీకు రాబోవు సంవత్సరంలో జరుగు ముఖ్య సంఘటనల అనగా వ్యాపారంలో లాభనష్టాలు, పరీక్షలో ప్రమోషన్లు ట్రాన్స్‌ఫరు, సంతానం, వివాహం సుఖ సంతోషాలు



మరియు చెడు వస్తు వస్తుందో చేసుకొను విధానములు రు. 1-25 లకే పంపెదము. పోస్టేజీ ఖర్చులు అదనం.

PT. DEV DUTT SHASTRI
RAJ JYOTSHI (MAP)
P. B 86. JULLUNDUR CITY.


కూడా అవడంతో ఏప్రిల్ ఫూల్‌ని అయి పోయింది నా ప్రీతి.

'...ఏదో కాలక్షేపానికి నీతో స్నేహం చేశాను కాని నాకు మరో ఉద్దేశం ఏమీ లేదు రాజీ, నీ మనస్సుకి కష్టం కలిగించడం యిష్టంలేక అప్పట్లో అవసరమైన అబద్ధాలు కూడ చెప్పేవాణ్ణి. నీ నిష్కల్మషమైన అభిమానం చూసి, నేను కూడా ఔదార్యం చెప్పకుండ ఉండలేక పోతున్నాను. నేను వివాహితుడను రాజేశ్వరీ! చిన్నతనంలోనే అయిపోయింది నా వివాహం. ఈ వూరు నుంచి ట్రాన్స్‌ఫర్ అయిన తరువాత ఫామిలీని తెచ్చుకోవాలి. ఇంతవరకు నీ జీవితంతో చెలగాటం ఆడినందుకు క్షమించు...' అంటూ రాశాడు నటరాజన్ హు! మొగ లక్షణం పోనిచ్చుకున్నాడు కాదు! స్నేహం కాలక్షేపానికా? ఆడవాళ్లు—అందులోనూ పెళ్లి కాని ఆడవాళ్లంటే — అంత తేలికై పోయిందా? హే! భగవాన్ స్త్రీ హృదయంలో ప్రేమ అనేది వివాహం అయిన తరువాతనే అంకురించేటట్టు చేయి!

మా మాలతి చివాట్లు పెడుతూనే ఉండేది 'ప్రతిదానికీ అంత సీరియస్‌గా తీసుకోకూడదు రాజీ!' అని. ఏం చేయను? ఈ సంఘటన నా మనస్సుని తీవ్రంగా గాయపరిచింది. దాని అఘాతంలోపడి నేను యిదవుతున్న అవస్థలోనే నా జీవితంలో ఈ పరిణామాలు చకచక జరిగిపోయాయి.

అదీ ఒకందుకు మంచిదే ననిపిస్తోంది. ఈ ఝంఝామారుతంలో ఈ విధంగా కొట్టుకుపోయి, ఒక ఒడ్డున చేరగలిగాను. ఇదే జరగకపోతే, ఆ బలహీన మనస్త్వంలో ఏ అఘాయిత్యానికి పాల్పడి ఉండే దాన్నో! మా తలిదండ్రులు అంత తొందర పడడానికి కారణం— తరవాత తెలిసింది— నా ఈ భాగోతం అంతా వాళ్లకి చూచాయగా తెలిసిపోవడమేనట! కన్నబిడ్డ జీవిత సౌఖ్యం, తమ వంశగౌరవం దక్కేటట్టు అంతకన్నా యేం చేయగలరు?

కాలం అనే మహాశక్తి అన్నింటినీ సరిదిద్దుతుంది కదా! నా మానసికాఘాతం నుండి నేను కోలుకోడానికి కొంతకాలం పట్టింది. ఈలోగా నా శ్రీవారి ఆదరణా, ఆప్యాయతలు నేను కోలుకోవడానికి మరింత ఉంగరాలజుట్టుతో, ఎప్పుడూ నవ్వే ముఖంతో, వపిమిరంగులో నిండైన విగ్రహం — కంటపడగానే ఏదో తెలియని మధురానుభూతి నరనరాలకి ప్రాకిపోయేది. సుందర స్వరూపానికితోడు, సుకుమారమైన భావసంపద, సంస్కారం ఉట్టిపడే ప్రవర్తనా యివన్నీకలిసి ఆయనపైన నాకుండే భక్తివిశ్వాసాలని ద్విగుణీకృతం చేశాయి. మనసులోనే ఆరాధించడం మొదలుపెట్టాను.

ఆరాధన అంటే మా మాలతి నవ్వుతుందేమో! ఇంతకుముందు చేసినది పిచ్చి ఆవేశంతో ప్రణయారాధన. ఇప్పుడు చేస్తున్నది నిండుమనస్సుతో ఆత్మార్పణ!

రోజులు గడిచినకొద్దీ ఆయన మంచితనం మరింత బయలుపడేది. ఆ మంచితనం చూసినకొద్దీ నాలో ఒకరకమైన తెలియని భయం ఆవహించేది! 'ఇటువంటి పవిత్ర మూర్తితో, నీవంటి కలుషితాత్మ సాహచర్యం గడపడమా? నా సామీప్యతతో ఆయన పవిత్రతకూడా కలుషితమైపోతుందేమో?' అనే బాధ కలిగేది. ఇటువంటి బాధ కలిగినప్పుడల్లా, నా ప్రవర్తనలో నాకు తెలియకుండానే మార్పు వచ్చేది. అన్నీ సపర్యలూ చేసేదాన్ని ఒక రకమైన భయంతో — ఒక విధిలాగా చేసేదాన్ని కాని అందులో ఆప్యాయత కనిపించేది కాదేమో? అక్కడికీ వారు ఎంతో మృదువుగా 'ఏం రాజీ అలా ఉన్నావ్? ఒంట్లో బాగాలేదా? నాతో చెప్పడానికి కూడా నీకు అభ్యంతరమా?' అని ఎన్ని విధాలో అడిగేవారు. ఏమనిచెప్పను? ఎలా చెప్పను?

నేనెంత జాగ్రత్తపడినా, నా ప్రవర్తన వారికి వింతగానే కనిపించేది కాబోలు. నా మీద అనుమానం, దురుద్దేశం లేకపోయినా, నా మనస్సు తెలుసుకునేవరకూ ఆయన చేద్దామనుకున్నారు కాబోలు ఒకనాటి రాత్రి నేను ఆయన మంచంమీదకి చేరబోతోంటే, అన్నారు, 'శరీరాలు కలవడం కాదు రాజీ, నా ఉద్దేశంలో దాంపత్యం అంటే మనసులు కలవడం ప్రధానం. నీ మనస్సు కుదుటపడేదాకా నేను ఎలాంటి బలవంతం చేయదలుచుకోలేదు.' అని వారంటే తల ఆ మంచంకోడుకి బద్దలు కొట్టుకోవా లని

కించింది. ఇంత హృదయ మార్దవం కల వ్యక్తికూడా నా కారణంగా క్షోభ పెడుతున్నాను కదా! హే భగవాన్ ఏమిటి నాకు దారి?'

అప్పటినుంచీ నా మనస్సుని నేనే సమాధాన పరుచుకోడానికి ప్రయత్నించి క్రమంగా కృతకృత్యురాల నయ్యాను. మునుపటి అవేదన కొంత తగ్గింది. నా యీ సాధనకి వగా మాలతి ఉత్తరాలుకూడా చాలా సహాయపడ్డాయి.

'...రాజీ మా స్కూల్లో మేష్టారు ఒకాయన అంటూ ఉండేవారు. ఆడదాని హృదయం ఖాళీసీసా వంటిది. ఏ పరిస్థితుల్లో దేనితో నింపితే ఆ రూపంలోనే కనిపిస్తుంది. పరిస్థితుల ప్రభావంవల్ల ఒకసారి కాకుండా అనేకసార్లు—మొదటిదానిని ఖాళీచేసి రెండోదానితో—నింపడం జరుగుతుంది. అందుకే స్త్రీ భావాలకి నిలకడ లేక పోవడం అని. అప్పుడు ఆయనతో నేను వాదించాను కాని, ఇపుడు నీవిషయం చూస్తుంటే ఆయన ఎంత అనుభవంమీద చెప్పారా అనిపిస్తుంది.

'నీ హృదయంలో నింపబడిన మొదటి దాన్ని ఖాళీచేసి, ఇప్పుడు పవిత్ర జలంతో నింపుకొని పదిలంచేసుకో. యిక నివేదన మాట అంటావా? తప్పు చేసినవాళ్లు శిక్ష అనుభవించక తప్పదు. కాబట్టి నీ తప్పుకు—తెలిసిచేసినా తెలియక చేసినా—నీవూ శిక్షకి సిద్ధమై, నీ మనస్సులోని బాధనంతా మీ వారికి చెప్పేసి, ఆయన కాళ్ళమీదపడి క్షమించమని, లేదా తగిన శిక్ష వేయుమని ప్రాధేయపడు ఏ శిక్ష విధిస్తే దాని అనుభవించు. ఒకవేళ నువ్వు భయపడే విపరీత పరిణామ మేర్పడితే—ఈ నరక యాతనకంటె అదేసుఖమని నాఅభిప్రాయం.

'నీ భ్రమ కాని నీ ఉత్తరాలనిబట్టి అర్థంచేసుకుంటే, మీవారు నిన్ను తప్పకుండా క్షమిస్తారని నాకు నమ్మకం కలుగుతోంది. వయస్సహజమైన రీతిగానే చేశావు గాని హద్దు మీరలేదుగా. అందుకని విషయం వివరంగా చెప్పి, పర్యవసానానికి సిద్ధపడు. ఏమిటంటే ఆ పర్యవసానం నాకూ తెలియజెయ్యి...'

ఈ ఉత్తరం చదివిన తరువాత నాకూ ఒకరకమైన ధైర్యం వచ్చింది. ఆ ప్రవా

రమే చేస్తున్నా: పాపం ఇంతకీ ఆయన ఏమనుకుంటున్నారో యేమో!


## వసంతరావు చెప్పిన కథ

ఏమనుకోవాలో అర్థంకాని పరిస్థితి యేర్పడింది నాకు. వృత్తిరీత్యా సైకలాజికల్ ఎంకరేజ్‌మెంటు యిచ్చి ఎంతమందో పేషెంట్లని ఉత్సాహవంతులనిచేసిన డాక్టరునైన నేను నా స్వంత విషయంలో విజయవంతం కాలేకపోవడం నాకూ ఆశ్చర్యంగానే ఉంది. సున్నిత స్వభావం కల ఆమె ఏమంటే ఏమనుకుంటుందోననే ఉద్వేశంతోనే అంతసాహసం చేయలేకపోయాను.

పెళ్లిచూపులకని వెళ్లినప్పుడు రాజేశ్వరిని చూడగానే 'ఈమె నా హృదయేశ్వరి అయితే ఎంత అదృష్టం!' అని అనుకున్నమాట నిజం. నిజంగా నాఅదృష్టం ఫలించినందుకు ఎంతగానో మురిసిపోయాను. చదువు, సౌందర్యంతోబాటు ఉత్తమ సంస్కారంగల నిరాడంబర యువతి అని తెలిశాక మరింత సంతోషం కలిగింది. ఆమె సాహచర్యంతో అనూహ్య సుందర సౌఖ్యాలనుభవించాలన్న నా ఆశలు అడియాశలు అయినప్పుడు అంతగానూ క్రుంగిపోయాను.

పరిచర్యల విషయంలో రాజీకి ఎప్పుడూ యేమరుపాటులేదు. నా ఉద్దేశాలు, ఇష్టాలు గ్రహించినట్టుగా ముందుగానే అన్నీ ఏర్పాటు చేసేసేది. ఆమె నా జీవితంలో ప్రవేశించాక, జీవితానికి ఒక అర్థం, అందం కనిపించాయి. కాని యిన్నిచేసినా ఆమె యేదో ముభావంగా ఉండడం మాత్రం నాకు బాధకలిగేది. చేసే పనులలో అప్యాయత, ఆత్మార్పణకంటె విధ్యుక్తం అనే భావనే ఎక్కువగా కనిపించేది. అక్కడికీ ఎన్నోవిధాల ఆమె మనోగతభావాలు తెలుసుకుందామని ప్రయత్నం చేశాను, లాభం లేకపోయింది. చివరికి శారీరక సంబంధమైన అనుభూతుల విషయంలో కూడా ఆమెలో కావలసిన చైతన్యం కనిపించకపోయేసరికి, నాకు నేనే సర్దిచెప్పుకుని, కొంత వ్యవధి తరువాత పరిస్థితులు చక్కబడకపోవనే ధైర్యంతో తగిన జాగ్రత్తలు తీసుకున్నాను.

ఒక్కొక్కప్పుడు క్షణికోద్రేకంలో పురుష సహజమైన అనుమానం బయలుదేరి అనేక ఆవేశాలకి దారితీసి ఉద్రేకపరిచేది. 'కొంపదీసి ఈమె మనస్సులో ఇంకెవరైనా స్థానం సంపాదించుకో లేదు కదా? నాతో ఈ పెళ్లి బలవంతంగా జరగలేదుకదా?' అనే సందేహాలు బాధ



(పోటీ తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లకే పరిమితం)

పెట్టేవి. కాని ఆమె ప్రవర్తనలో ఆ సంబంధమైన చిహ్నాలు ఎప్పుడూ కనిపించ లేదు. మరి ఎందుకామె యింత ముభావంగా నిర్లిప్తంగా ఉంది?

మరికొన్ని సమయాల్లో ఆమె చర్యలు నా సమక్షంలో జాగ్రత్తగా పరిశీలిస్తే, ఏదో భయం ఆమెను పీడిస్తున్నట్టు అనిపించేది. నాకు చెప్పడానికి భయపడి యేదో దాస్తున్నట్టు, అది నాకు తెలిస్తే యెటువంటి విషమ పరిణామాలు సంభవిస్తాయో అని హడలి పోతున్నట్టు తోచేది నాకు. ఎంతగా ప్రయత్నించినా, ఆమె గత జీవితంలో తప్పటడుగు వేసి ఉంటుందనే అనుమానం వచ్చినా నాకు కలిగేది కాదు నా అంతరాత్మ ప్రబోధించిన నాకు ఎంతో విశ్వాసం కూడాను.

'అయితే యిటువంటి విచిత్ర దాంపత్య జీవితం ఎంతకాలం సాగాలి? పరిష్కార మార్గం ఏ విధంగా లభ్యమవుతుంది? భగవంతుడా! ఏమిటి ఈ పరీక్ష' అని ఎన్నో రాత్రులు డాబామీద పడుకున్నప్పుడు నాలో నేను ప్రశ్నించుకునేవాణ్ణి. ఆ సమయాల్లో యేమీ తోచక ఆకాశం వైపు చూసేవాణ్ణి. మబ్బులు కమ్మిన చంద్రుణ్ణి చూసినప్పుడల్లా నా రాజీ జ్ఞాపకం వచ్చేది. మానసిక వేదన అనే మబ్బు కమ్మిన నా రాజీ సంతోషం అనే చంద్రుడు ఇలాగే మసక మసకగా కనిపిస్తున్నాడు. ఆ మబ్బు తొలగిన తరువాత ప్రకాశించే చంద్రునిలాగే నా రాజీ ముఖం సంతోషంతో ప్రకాశిస్తుందా? ఎంతకాలం యిలా ఈ నిరీ

## వసంతరాజీయం

క్షణతో గడవాలి? తొందరపడి నేను ఏ చర్య తీసుకున్నా ఫలితాలు ఎలా పరిణమిస్తాయో? అనంత శక్తిమంతమైన కాలమే దీనికి పరిష్కారం చేయాలి అనే ఓదార్పుతో కాలం గడుపుతున్నా.

చివరకి ఒకనాడు ఆ పరిస్థితి రానే వచ్చింది. ఆనాడు హాస్పిటల్‌నుంచి కొంచెం ఆలస్యంగా యింటికి వెళ్ళాను. దగ్గరగా ఉన్న వాలుతలుపు త్రోసుకుని లోనికి వెళ్ళాను. అంతా చీకటిగా ఉంటె, నేనే స్విచ్ వేశాను. ఆ వెలుగులో, ఆ హాల్లోనే కుర్చీలో కూర్చున్న రాజీనిచూసి ఆశ్చర్య పోయాను. ఆ లైటు పడగానే ఆమెకూడా ఉలిక్కిపడి నావైపు చూసింది. సరిగ్గా అదే క్షణంలో ఆమెముఖం చూసిన నాకు ఆమె కళ్ళల్లో నిండుగాఉన్న నీళ్ళు, చెంపలపై తెల్లటి చారలు కనిపించాయి. నా హృదయం ద్రవించిపోయింది. దగ్గరగా వెళ్ళి తలమీద చేయివేసి, మెల్లగా 'ఏమయింది రాజీ! ఎందుకు ఈ—'

అన్న నా వాక్యం పూర్తికాకుండానే ఆమె ఒక్క ఉదుటున లేచి నా కాళ్ళమీదపడి, 'ఏమండి నన్ను క్షమించరూ? క్షమించరూ?' అంటూ అలాగే ఉండిపోయింది.

ఒక్కక్షణంపాటు అప్రతిభుణ్ణి అయ్యాను. అంతలోనే మళ్ళీ తేరుకుని ఆమెను లేవనెత్తి, సోఫామీద కూర్చోబెట్టి, ఆమె చేతిని నా చేతుల్లోకి తీసుకుంటూ అనునయంగా అడిగాను.

'ఏం జరిగిందని రాజీ క్షమించడం? నువ్వేమీ పొరపాటు చేయలేదుకదా!'

'ఉహూఁ! నేనింకా ఈ బాధని మనస్సులో దాచుకుని యాతనపడలేను. ఉన్నది ఉన్నట్టుగా మీకు చెప్పేస్తున్నాను. ఆ తరువాత మీరు ఏశిక్ష విధించినా తృప్తిగా అనుభవిస్తాను.'

వెక్కిళ్ళలో కొంత విరామం కలిగింది. నేను గుడ్లప్పగించి చూస్తున్నాను.

'మన పెళ్ళికి పూర్వం నేను వయో దోషం కారణంగాననండి మరే కారణమువల్ల ననండి, ప్రేమలోపడి —'

'నటరాజన్ అనే అతనిని నమ్మావ్.'

ఈసారి అప్రతిభురాలు కావడం ఆమె వంతు అయింది. నేను నా ధోరణిలో చెప్పుకుపోయాను.

'అతను నిన్ను మోసంచేశాడు అంటావా?'

'ఇదంతా మీకు —?'


'ఎలా తెలిసిందంటావ్? ఎంతకాలం నుంచో జరుగుతున్న పాతకథే మీ విషయం లోనూ జరిగింది. కొంతమంది పురుష పుంగవులకి మల్లేనే అతనుకూడా ప్రవర్తించి తన నైజగుణం యిప్పుడు కూడా బయటపెట్టుకున్నాడు. ఆ రోజుల్లో నువ్వు అతనికి రాసిన ఉత్తరాలన్నీ నాకు కట్టకట్టి పంపాడు. ఈ ప్రొద్దున్నే అందింది.'

'అయితే ఆ ఉత్తరాలన్నీ మీరు —'

'శ్రద్ధగా చదివాను' అన్నాను నవ్వుతూ. 'అందులో నీ హృదయమార్దవానికి ముగ్ధుణ్ణి య్యాను. నిజం రాజీ! ఒక స్త్రీ తాను మనసారా నమ్మిన పురుషునిపట్ల ఎంత గాఢంగా నమ్మకం కలిగివుంటుందో నాకు అవి చదివిన తరువాత అర్థం అయింది. అంతటి సహృదయురాలు నా సొంతం కావడం నా అదృష్టం అనుకున్నాను.'

'అయితే మీకేం కోపం— అదేబాధ — కలగలేదా?' ఇంకా ఆమె గొంతు అనుమానాన్నే ధ్వనిస్తోంది.

'పిచ్చి రాజీ! కోపం ఎందుకు? అతగాడి నీచబుద్ధి తెలిసివచ్చిందికాని ఇందులో కోపం రావడానికి ఏముంది? పెళ్ళికాక పూర్వం ఎన్నో అనుభవాలు అవుతూ ఉంటాయి. పెళ్ళి చూపులకని ఎందరినో చూస్తాం. కొందరు నిజంగా మనవాళ్ళైతే బావుండును అని మనస్సు యేవేవో ఊహలు పెంచుకుం టుంది. అది కాకపోతే, ఆ ఊహా ద్రోహం



'అవుతుందా ? ఇది తలాంటిదే అనుకుంటే తేలిపోతుంది కదా ?'

'ఈ విషయం మీకు తెలిస్తే ఏమవుతుందో నని యింతకాలం నాలోనేను కుమిలి పోయాను. అందుకే మీతో సరిగ్గా ఉండలేకపోయా. ఈవేళ ఆ దుర్మార్గుడు నాకు ఉత్తరం రాశాడు, ఆ నా ఉత్తరాలు మీకు పంపి యాగీచేస్తానని. అందుకనే ఈవేళ ఈ విషయం నా అంతట నేనే చెప్పేసి, పశ్చాత్తాపం ఏదయినా అనుభవించడానికి నిశ్చయించుకున్నాను. మీరెంత ఉదార...'

'అహా! అప్పుడే పొగడ్తలు మొదలు పెట్టకు. ఇందులో నా ఉదారత్వం ఏమీ లేదు. పిచ్చిదానా జ్ఞానమున్న ఎవరైనా ఇలాగే చేయాలి. ఇందులో నీదోషం మాత్రం ఏముంది ? అతడుచేసిన మోసం వల్ల నీ మనస్సు మారింది. ఇంతవరకు పశ్చాత్తాపాగ్నిలో మగ్గి పునీతం అయింది. అంతకన్న నీకు వేరే శిక్ష ఏముంది ?'

'ఏమయినా అందరు మొగాళ్లు మీ అంత విశాలంగా ఊహించ లేరనుకుంటా. ఇంతటి విశాల హృదయులు దొరకడం నా అదృష్టం'

'హృదయ వైశాల్యం అంటే సంస్కారం అంటే బావుంటుందేమో. మా మేష్టారు ఓ కొయన చెబుతూ ఉండేవారు స్త్రీకూడా లత వంటిదేనని. ఒక ఆధారం లభించగానే అంటి పెట్టి దానికి అల్లుకుపోయి పైకి పాకడానికి ప్రయత్నిస్తుంది. ఏ కారణం వల్లనైనా ఆ ఆధారం పోతే, కుప్పలా కూలి పోతుంది. మరొక ఆధారం లభించగానే మళ్ళీ దానిని ఆశ్రయించి, శోభించడానికి ప్రయత్నిస్తుంది. ఇది స్త్రీ జీవితానికి సహజ లక్షణం. దీనిని సరిగ్గా అర్థం చేసుకుంటే ఏ అనర్థాలూ ఉండవు. ఇక పైనా నీమనస్సులోని—'

'ఆవేదన అంతా తీరిందిబాబూ మీదయ వలన. ఇకనుంచి ఈ వసంతాశ్రయంతో ఈ రాజీలత—'

'ఫలపుష్పభరితమై శోభించుగాక! రా, డాబామీద కాసేపు కూర్చుందాం' అంటూ చిరునవ్వుతో వ్రేళ్ళు కలుపుతూ, ఒకరి కొకరు ఆనందమైనట్టు నడిచి పైకివెళ్లాం.

సరిగ్గా అప్పుడే మబ్బుతొలగిన రాజా మండలోని చంద్రికలు వెదజల్లుతున్నాడు. ●

# రంగుల రాజ్యం




# చీమ

చీమలు సర్వసామాన్యమైన జీవులు. అవి తినని ఆహారం లేదు అవి ఆక్రమించని ప్రాంతాలు కూడా లేవని చెప్పుకోవచ్చు. అంతేకాదు. మనిషి ఈ భూమి మీద అవతరించడానికి పూర్వం, అనేక కోట్ల సంవత్సరాల క్రితమే మానవుడి నాగరికతలోని ప్రాథమిక సూత్రాలను ఆచరణలో పెట్టాయి.

చీమలు వంట ఇంటిలోను, సామాను గదుల్లోనూ చేసే పనుల కంటే ఎక్కువగానే చేస్తాయి. అవి చేసే పెక్కు పనులు మరే జంతువుకు సాధ్యం కావు మనిషి కొన్ని చేసినా అన్నీ చెయ్యలేడు.

చీమలు సుమారు 6000 జాతులున్నాయి. కాని వాటి జనాభా మాత్రం మనకు అనూహ్యం. అవి అసంఖ్యాకంగా ఉంటాయి. చీమలు కలిసికట్టుగా మనిషి కుటుంబం కోలనీ-గా జీవిస్తాయి. కొన్ని మగవి, కొన్ని ఆడవి ( రాణీ చీమలు) మిగతావన్ని, పని చీమలుగానో, సైనిక చీమలుగానో కోలనీకి ఉపయోగపడతాయి.

చెట్ల మీద కొన్ని 'ఏఫిడ్స్' అనే కీటకాలు ఉంటాయి. అవి తియ్యని తేనెను స్రవిస్తాయి చీమలు ఏఫిడ్సను ఎదుటుకు పోయి తెచ్చు కొంటాయి. వాటికి ఆహారం పెడతాయి వాటి నుండి తేనెను గ్రహిస్తాయి. వాటి కోసం ప్రత్యేకం 'శాల'లను నిర్మిస్తాయి. మనం ఆవుల విషయంలో చేసేది అదే కదా?. మరికొన్ని జాతుల చీమలు పుట్ట చుట్టు గింజలు పడేసి, ఆ మొక్కల నుండి గింజలు గ్రహిస్తాయి (పంటలు పండించడమే కదా!) మరొక జాతి చీమ ఉంది. దాన్ని గొడుగు చీమ అంటారు. చెట్టు ఆకుల్ని త్రుంచి, గొడుగు పట్టుకొన్నట్టుగా పుట్టకు తెచ్చు కొంటుంది. దానిని గుండ్రని ముక్కలుగా కత్తిరించి, దాని మీద ఎదిగే "బూజు" తింటుంది. కొన్నిజాతుల చీమలున్నాయి (మన చలి చీమల్లాంటివి) అవి అంటే సింహానికైనా వెరుపే. పెద్ద పెద్ద సైన్యాల లాగా ఆ చీమలు పోతాయి. ఒక ప్రత్యేక గృహం అంటూ వాటికి ఉండదు. నిత్యసంచారులు. కదలకుండా తాడో, గొలుసో వేసి కట్టేసిన సింహాన్ని గాని గుర్రాన్ని గాని బ్రతికుండగానే పీకి తినేస్తాయి. యుద్ధాలకు, బానిసల నేర్పుకు వేటకు కొన్నిజాతుల చీమలు ప్రసిద్ధి. ఆ యుద్ధాలలోనే కొన్ని మిగతా జాతుల చీమ పుట్టల మీద దాడ చేసి, వాటి పిల్లల్ని, గుడ్లను తీసికొని వచ్చి పెంచుతాయి. పెద్దయ్యాక వాటిని బానిసలు చేస్తాయి. వీటికి. అన్నివిషయాలు వీటితోనే చేయించు కొంటాయి. ఆహారం కూడా నోటికి బానిసలే అందించాలి.

చీమల్లో దొంగజాతులు కూడా లేకపోలేదు. పెద్దజాతుల చీమల పుట్టల్లో, చిన్న చిన్న చీమలు పుట్టలు ఏర్పరుచుకొంటాయి. సమయం కనిపెట్టి, ఆహారాన్ని, ఆ చీమపిల్లల్ని దొంగతనం చేసి లాక్కుపోతాయి. అవి తరుముకొని వచ్చినా చిన్నరంధ్రంలో దూరి పోవడం వల్ల, వాటికి చిక్కవు.

తేనెచీమల జాతి ఒకటి ఉంది వాటికి పువ్వుల్లోని తేనె అంటే ఎంతో ప్రీతి. కాని తేనె నిత్యం దొరకదు కదా? వాటికి దాచుకోడానికి అవకాశంలేదు కదా? ఈ సమస్యను అవి విచిత్రంగా పరిష్కరించాయి. తేనె నోటి లోనిగాని పుట్టలోని కొన్నిటికి అందిస్తాయి. ఇలా, ఇలా స్వీకరించడంతో వాటి పొట్ట ఉబ్బి గుండ్రంగా ద్రాక్షపండులా అయి పోతుంది. ఇక అది కదలలేక పుట్టకు ఒకచోట అంటి పెట్టుకొని వ్రేలాడుతుంది. అవే నిలవ సంచులు.

కష్టానికి గల ఫలితం, శ్రమలోని ఆనందం, మా పులకు నేర్పింది చీమలే. తాము తింటూ ఒకరికి పెడతాయి కూడా. చీమల పుట్టల్లో అనేక రకాల జాతులు— చీమలు కానివి కూడా— అతిథులుగా ఉంటాయి.

—జమ్మి కోనేటిరావు.